


# శ్రమ

**దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక !**

**మూలవాక్యము** : యెషయా గ్రంథము 53:4 - నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను మన వ్యసనములను వహించెను అయినను మొత్తబడినవానిగాను దేవునివలన బాధింపబడినవానిగాను శ్రమనొందినవానిగాను మనమతనిని ఎంచితిమి.

**ప్రియ సహోదరి ,సహోదరుడా ! మనము చేసిన ,మన పితరులు చేసిన పాపములవలన ,అపరాధముల వలన ,అతిక్రమము వలన మరియు దోషముల వలన మరణించి నరకమునకు పోవలసిన మనల్ని మరణము నుండి తప్పించి పునరుత్థానము దయచేసి పరలోకములో తండ్రి సన్నిధి ఎదుట మనలని అందరిని నివసింపజేయటం కోసము యేసు క్రీస్తు ప్రాణము పెట్టునంతవరకు శ్రమ పొందెను . అయన పొందిన శ్రమను వర్ణించుటకు ఏ నరునికి శక్తి కాని జ్ఞానము కాని చాలదేమో ...........! అయినను ఆ శ్రమను అర్థం చేసుకోకపోతే మన జీవితము వృధా! ఆ శ్రమను అర్థం చేసుకోవటం ఒక్కరోజులో సాధ్యం కాదు ఇంకా చెప్పాలంటే మన జీవిత కాలం సరిపోదు . అందుకే క్రీస్తు పడిన ఆ శ్రమను అందరు అర్థం చేసుకోవడం కోసం సం" ఒకసారి 40 దినములు ధ్యానాలతో సాగిపోదాము ..................**

1 పేతురు 4:13 - క్రీస్తు శ్రమలనుగూర్చిన సాక్షిని .

భక్తుడు చెప్పినట్టు మనమందరము క్రీస్తు శ్రమలకు సాక్షులము .

ఆయన శ్రమలను గూర్చి సాక్ష్యం ఇవ్వటం మనకు సాధ్యపడదు . మరి ఎలా అంటే అది ఆయన ఆత్మ (క్రీస్తు) ఉంటేనే సాధ్యపడుతుంది.

**1 పేతురు 1:11 -** మీకు కలుగు ఆ కృపనుగూర్చి ప్రవచించిన ప్రవక్తలు ఈ రక్షణనుగూర్చి పరిశీలించుచు, తమయందున్న క్రీస్తు ఆత్మ క్రీస్తు విషయమైన శ్రమలనుగూర్చియు వాటి తరువాత కలుగబోవు మహిమలనుగూర్చియు ముందుగా సాక్ష్యమిచ్చునపుడు.

అయితే యేసుక్రీస్తుని వెంబడించిన వారికి శ్రమ కలుగుతుందా ? అని చాల మంది ప్రశ్న .ఈ ప్రశ్నకు లేఖనాలు ఏమి సమదానమిస్తున్నాయో పరిశీలిద్దాం.

**యోహాను సువార్త 16:33 - లోకములో మీకు శ్రమ కలుగును;** అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నాననెను.

పైన చెప్పబడిన విధముగా చూస్తే మనకు లోకములో శ్రమ కలుగుతుంది .

అయితే లోకములో మనకు శ్రమ 2 విధములుగా కలుగుతుంది

1. యేసు క్రీస్తు వారు పడ్డ శ్రమను అర్థం చేసుకొని ,అంగీకరించి ఆయనను వెంబడించిన వారికి .

2 . యేసు క్రీస్తు వారు పడ్డ శ్రమను అర్థం చేసుకోకుండా ఆయనను అంగీకరించని వారికి

- ఇంకా సత్యములోనికి వెళితే మనము ఆయన శ్రమలలో పాలివారము కూడా !

## శ్రమలో పాలివారము :

1 పేతురు 4:13 - క్రీస్తు మహిమ బయలుపరచబడినప్పుడు మీరు మహానందముతో సంతోషించు నిమిత్తము క్రీస్తు శ్రమలలో మీరు పాలివారై యున్నంతగా సంతోషించుడి.

అయన శ్రమలలో పాలి వారము  కావాలంటే

**లోకసంభంధమైన వాటిని పెంటతో  సమానముగా ఎంచుకోవాలి**

**ఫిలిప్పీయులకు 3:10** - ఆయన శ్రమలలో పాలివాడనగుట యెట్టిదో యెరుగు నిమిత్తమును, సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను.

పెంట తో అనగా ( మలమును ఒకసారి విసర్జించిన తరువాత తిరిగి దాని జోలికి మనము వెళ్ళాము కదా ఆలాగుననే లోకమును మనము విసర్జించాలి )

వాక్యము నిమిత్తము శ్రమ : మత్తయి 13:21 - రాతినేలను విత్తబడినవాడు వాక్యము విని వెంటనే సంతోషముతో దాని నంగీకరించువాడు. అయితే అతనిలో వేరు లేనందున అతడు కొంతకాలము నిలుచును గాని, వాక్యము నిమిత్తము శ్రమయైనను హింసయైనను కలుగగానే అభ్యంతర పడును.

ఎవరైతే దేవుని వాక్యము ప్రకారము అనగా దేవుని చిత్త ప్రకారము ఈ లోకములో జీవిస్తారో వారికి శ్రమలు గలుగును అని వాక్యము సెలవిస్తుంది ,ఆలాగున శ్రమలు అనుభవించిన వారు చాలా మంది భక్తులు మన ముందు వున్నారు ( అబ్రహాము ,యోబు , అపోస్తులులు ,పౌలు ...........)

**శ్రమలు విస్తరిస్తాయి** -  2 కొరింథీయులకు 1:5 - క్రీస్తుయొక్క శ్రమలు మాయందేలాగు విస్తరించుచున్నవో, ఆలాగే క్రీస్తుద్వారా ఆదరణయు మాకు విస్తరించుచున్నది.

**శ్రమలో ఎలా వుండాలి :**

**ఓర్పు కలిగి ఉండాలి** -రోమీయులకు 12:12 - నిరీక్షణగలవారై సంతోషించుచు, శ్రమయందు ఓర్పు గలవారై, ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి.




**శ్రమలో మనము కలిగిన ఓర్పు అనేక మందికి అతిసయకారణముగా వుండాలి**

2 థెస్సలొనీకయులకు 1:4 - అందువలన మీ హింసలన్నిటిలోను, మీరు సహించుచున్న శ్రమలలోను, మీ ఓర్పును విశ్వాసమును చూచి, మేము దేవుని సంఘములలో మీయందు అతిశయ పడుచున్నాము

**ధైర్యము కలిగి వుండాలి :** యోహాను సువార్త 16:33 - లోకములో మీకు శ్రమ కలుగును; **అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నాననెను**

**ఎట్టి శ్రమలో నైన దేవుడు మనలను ఆదరిస్తాడు -2 కొరింథీయులకు 1:4** - దేవుడు మమ్మును ఏ ఆదరణతో ఆదరించుచున్నాడో, ఆ ఆదరణతో ఎట్టి శ్రమలలో ఉన్నవారినైనను ఆదరించుటకు శక్తిగలవార మగునట్లు, ఆయన మాశ్రమ అంతటిలో మమ్మును ఆదరించు చున్నాడు.

**మహా శ్రమలు నొందిన వారు కలరు :**

**ప్రకటన 7:14** - అందుకు నేను అయ్యా, నీకే తెలియుననగా అతడు ఈలాగు నాతో చెప్పెను వీరు మహాశ్రమలనుండి వచ్చిన వారు

**క్రీస్తు శ్రమలో పాలివారై నిలిచిన వారికి పరలోకములో ప్రవేశము**

**అపొస్తలుల కార్యములు 14:22** - మనుష్యుల మనస్సులను దృఢపరచివిశ్వాసమందు నిలుకడగా ఉండ వలెననియు, అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి.





క్రీస్తు కొరకు శ్రమ పడిన వారికి

.